ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విజయవాడలో శనివారం అవార్డు స్వీకరించారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, 5వ బెటాలియన్ కమాండెంట్ మలికా గార్గ్ కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు.

ఇందిరమ్మ కాలనీలోజరుగుతున్న భూ కబ్జాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

నకిలీ ఇళ్ల పట్టాలు తయారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి భూ కబ్జాలపై రెవెన్యూ యంత్రాంగం సమగ్ర దర్యాప్తు నిర్వహించి.నకిలీ పట్టాలు, ఇండ్ల పొజిషన్ పట్టాలు తయారుచేస్తున్న వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నకిలీ ఇండ్ల పొజిషన్ ధ్రువ పత్రాలు నకలు జత చేసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్ కు దర్యాప్తుకు పంపిస్తే సుమారు మూడు నెలలు అవుతున్న నేటి వరకు ఎటువంటి దర్యాప్తు చేయలేదని దర్యాప్తు ఎందుకు చేయట్లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు .శనివారం స్థానిక విలేకరులతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు, అర్హత లేని వారికి పట్టాల మంజూరుచేయడం లక్షల రూపాయలకు పట్టాలు అమ్ముకోవడం పై భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఆందోళన కార్యక్రమాలు సమంత జిల్లా కలెక్టర్ వారికి స్థానిక తాసిల్దార్ వారికి, రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి ఫిర్యాదులు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని గతంలో కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వారి ఇష్టాను సారంగా పెద్ద పెద్ద డూప్లెక్స్ ఇల్లు నిర్మించి లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని. నకిలీ ఇళ్లప ట్టాలను పక్కా ఆధారాలతో సీపీఐ పార్టీ నాయకత్వం ఎమ్మార్వో కి ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఆ నకిలీ పట్టాలపై దర్యాప్తు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. దీనినే ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యక్తులు దొంగ ఇల్లు పట్టాలను సృష్టించి ఇందిరమ్మ కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలను ఆక్రమణ చేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు .ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) తక్షణమే స్పందించి ఇందిరమ్మ కాలనీలోజరుగుతున్నటువంటి భూకబ్జాలు నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేయడానికి స్థానిక తహశీల్దార్ అధికారి వారికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలతో ఖాళీ స్థలాల ఇల్లు లేని నిరుపేదలతో ఆక్రమణ చేస్తామని అన్నారు. అర్హులు కాని వారికి పట్టాల మంజూరు, నకిలీ పొజిషన్ పట్టాలు, నకిలీ ఇండ్ల పట్టాలు తయారీ చేసి లక్ష రూపాయలకు అమ్మకాలు చేసిన వ్యక్తుల పైన అధికారులు చర్యలు తీసుకోకపోతే దర్యాప్తు కోసం ఏపీ లోకాయుక్త వారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. సిపిఐ పట్టణ నాయకులు పాలూరు కృష్ణ పాల్గొన్నారు,

సచివాలయాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని సచివాలయాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని, అందుకు తగిన సామగ్రిని అంతా నగరపాలక సంస్థ నుండే అందిస్తున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు 61 సచివాలయాలకు గాను గణతంత్ర దినోత్సవ కిట్లను సిద్ధం చేసి ఆయా సచివాలయాలకు అందజేశారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటం, త్రివర్ణ పతాకం, జెండా ఎగురవేసేందుకు తాడు, పూలు, పూజా సామాగ్రి, వంటివి ప్రతి సచివాలయానికి అందజేసే ఏర్పాట్లు చేశారు. దీంతో సచివాలయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు. కమిషనర్ చేసిన ఏర్పాట్లను ప్రశంసించారు. ఇదిలా ఉంటే నగరపాలక సంస్థ కార్యాలయానికి త్రివర్ణ వర్ణాలతో కూడిన విద్యుత్ దీపాలంకరణను చేపట్టారు. అలాగే భవనం అగ్రభాగంలో విజయనగరం నగరపాలక సంస్థ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచే విధంగా లోగోను విద్యుత్ కాంతులతో అమర్చారు. దీంతో కార్యాలయం ప్రత్యేక శోభను సంతరించుకున్నట్లయింది.

శ్రీ పైడితల్లి అమ్మవారి అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : పూసపాటి పెదవిజయరామరాజు చెల్లెలు ఆత్మాహుతి శ్రీ పైడితల్లి అమ్మవారి అవతరణ దినోత్సవాన్ని ఈనెల 28వ తేదీన నగరంలో ఘనంగా నిర్వహించడానికి శ్రీకారం చుట్టామని సాగి శివ సీతారామరాజు కళా బెడ్ రూమ్ వ్యవస్థాపకులు నాలుగెస్సుల రాజు, పైడిమాంబ దీక్ష ఆది పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ సూర్య పాత్రో లు తెలిపారు. విజయనగరంలోని జ్ఞానాంబ నగర్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పెద్ద విజయరామరాజు బొబ్బిలి యుద్ధంలో విజయం సాధించి నాటి రాత్రి గుడారంలో నిర్దిష్టంగా 27 1 1757 తేదీన తాండ్ర పాపారాయుడు హత్య చేశారన్నారు చెల్లెలు 28 జనవరి 1757 తేదీన పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. అది తెలిసిన బెస్తవారు పతివాడ కుటుంబీకులు చెరువును గాలించగా ప్రతిమ దొరికిందని పైడితల్లి గా నామకరణం చేసి వనం గుడిలో ప్రతిష్ట చేశారన్నారు. ఈ సంవత్సరం అదే రోజున పైడితల్లి అమ్మవారి ఆత్మాహుతి అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని భక్తులు ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవ విశేషాలను వివరించారు ఈ సమావేశంలో దీక్ష పీఠం కళా పీఠం ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

బాలమిత్ర ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో స్థానిక బిల్లలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న 65 మంది విద్యార్థిని విద్యార్థులకు బాలమిత్ర ఫౌండేషన్ ప్రతినిధి బి. రామరాజు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి. సత్యనారాయణ సిబ్బంది సి ఆర్ ఎం టి ఆర్. శంకర్రావు పాల్గొన్నారు. .

భద్రత లేకుండా బాధ్యతారాహిత్యంగా రోడ్డు మరమ్మతు పనులు

పనులు దగ్గర జెసిబి డ్రైవర్ తప్ప సిబ్బంది లేని వైనం

భయాందోళనలో వాహన చోదకులు, పాదాచారులు

విశాలాంధ్ర-మెరకముడిదాం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్డు మరమ్మతులు చేపట్టి సంక్రాంతి ముందు అందరికీ రహదారులు బాగు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టింది. ప్రభుత్వ లక్ష్యం మంచిదైనా సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరికి తార్కానమే వయా గాతాడ భీమవరం మీదగా చీపురువల్లి రోడ్డు మరమ్మతులు అని చెప్పక తప్పదు. రోడ్డు మరమ్మతులు జెసిబి తో చేస్తున్నప్పుడు పర్యవేక్షకులు లేకపోవడంతో జెసిబి ని అటుగా ఇటుగా తిప్పుతున్నప్పుడు వాహన చోధకులు మరియు పాదాచారులకు తెలియని పరిస్థితి. ప్రమాదం జరిగితే అటే గాని ఇటు కాదు అన్న విషయం కాంట్రాక్టుకు తెలియకపోలేదు జెసిబి డ్రైవర్ కి తెలియక పోలేదు. అయినా ఇష్టారాజ్యంగా పర్యవేక్షణ లేకుండా జెసిబి తో పనులు చేపడుతున్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టినప్పుడు ఎటువంటి ప్రమాదం సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజానీకం కోరుతున్నారు.

నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఐటిఐ లో జాబ్ మేళా



విశాలాంధ్ర-రాజాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ గవర్నమెంటు ఐ.టీ.ఐ కాలేజీ, రాజాం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ. డిప్లొమా, ఏదయినా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుండి 35 సవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతియువకులకు 29-01-2025 అనగా బుధవారం ఉదయం 9గం. నుంచి గవర్నమెంటు ఐ.టి.ఐ. కాలేజీ, రాజాం నందు జాబుమేళా నిర్వహించడం జరుగుతుంది.ఈ జాబు మేళాకు ఎల్.జి. ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెట్రో లాబ్స్, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ మొదలగు బహుళ జాతి కంపెనీలు హాజరు అయి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీ లో ఎంపిక చేసుకోవటం జరుగుతుంది.కావున ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతియువకులు తమ వివరములను హ్టిటిపి ://నైపుణ్యం.ఏపీ.గౌట్.ఇన్ వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డుతో పాటుగా రెస్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబు మేళాకు హాజరు కావలసినదిగా ప్రభుత్వ ఐ.టీ.ఐ రాజాం ప్రిన్సిపాల్ బి. భాస్కరరావు ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ బి. భాస్కరరావు కోరడమైనది. మరిన్ని వివరములకు నెంబర్ 7286042743 లేదా ల్ ఫ్రీ 9988853335 నందు సంప్రదించగలరు.

ఓటు హక్కు విధానంపై అవగాహన

తహసీల్దారు జే.రాములమ్మ

విశాలాంధ్ర-వేపాడ: ప్రస్తుత సమాజం రాజకీయంతో ముడిపడి ఉండడంతో వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు అనే ఆయుధం చాలా కీలకమని ఓటు హక్కుతోనే సమాజం అభివృద్ధి దిశగా నడుస్తుందని తహశీల్దార్ జె. రాములమ్మ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు అలాగే దాని వినియోగంపై విద్యార్థులకు సూచించారు.ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలి,ఓటింగ్ విధానంపై ప్రాక్టికల్ గా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.తహసిల్దార్ అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయలు వ్యాపారులవగల పోలింగ్ స్టేషన్ల 93, 94, 95 ఎన్నిక విధానం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పోలంపూడి ఉప సర్పంచ్ రుద్ర వెంకటరావు,ఆర్.ఐ.రామలక్ష్మి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

"సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్"

ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ ..

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ కూటమి ప్రభుత్వాన్ని (టీడీపీజనసేనబీజేపీ) డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు - స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో , కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 227 రోజులు. (12-06-2024 నుండి 25-01-2025) ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు.బాబు షూరిటీ.... భవిష్యత్తు గ్యారంటీ అని... బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టారన్నారు. (1) యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 రూపాయలు నిరుద్యోగ భృతి, (2) స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. (3) ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, (4) ప్రతి మహిళకు(వయస్సు 18-59) నెలకు రూ.1500 రూపాయలు, (5) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఆచరణలో మాత్రం (6) ఉచిత గ్యాస్ సిలిండర్ ఒకటి మాత్రం ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు అర్థాంతరంగా చదువులకు దూరం అవుతున్నారని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని విద్యాసాగర్ మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే దాదాపు రూ.4000 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు మాత్రమే కాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి నాయకులు నమ్మించి నట్టేట ముంచారని విద్యాసాగర్ అన్నారు. 12వ పిఆర్సి వేయకపోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. ఏ పెన్షన్ స్కీము ఉందో ఉద్యోగులకు అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు ప్రభుత్వ నిర్ణయం ఏమిటో కూడా చెప్పడం లేదని తెలిపారు. ఉద్యోగులకు ప్రభుత్వ బకాయిలు రూ.26,000 కోట్లు ఉంటే రూ.1300 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. సంక్రాంతి ముగిసి వారమైన నిధులు విడుదల చేయలేదని ఎద్దేవా చేశారు.రాజకీయాల్లో 40 సంవత్సరాల అనుభవం ఉందని, నాలుగో సారి ముఖ్యమంత్రి అయ్యానని, 1995 నుండి దావోస్ కి వెళుతున్నానని గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు ఆంధ్ర ప్రదేశ్ కు ఒక్క పెట్టుబడి కూడా ఆకర్షించలేకపోయారని విమర్శించారు.రాష్ట్రంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, గత ప్రభుత్వం అమలు చేసిన కొన్ని పథకాలు అమలు చేయడం మినహా కూటమి ప్రభుత్వం కొత్తగా ఒక్క పథకం కూడా అమలు చేయలేదు.కూటమినేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్లైన్లో వచ్చిన సూచనలు అన్ని క్రోడీకరించి ప్రజా మేనిఫెస్టో తయారుచేము అని చెప్పుకుంటున్న కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూటమినేతలను డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కోఆర్డినేటర్లు గెదెల తిరుపతిరవు , సతీష్ ఒ బి సి ఛైర్మను సురేష్, శ్రీనివాసరావు, షరీఫ్, బంగారు నాయుడు, పద్మనాభము పాల్గొన్నారు.

పాడి రైతులకు ఉపయోగపడుతున్న పశు వైద్యశిబిరాలు

విశాలాంధ్ర -జామి: అన్ని గ్రామాలలో పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తున్న పశు వైద్యశిబిరాలు పాడి రైతులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయి. మండలంలో ఇప్పటికే అనేక గ్రామాలలో శిబిరాలను నిర్వహించారు. తాజాగా శనివారం కుమరాం, అలమండ గ్రామాలలో పశువైద్యశిబిరాలను నిర్వహించారు. కుమరాంలో శిబిరాన్ని స్థానిక ఎంపిటిసి ప్రతినిధి కంది నరసింగరావు, సర్పంచ్ ప్రతినిధి పిన్నింటి రవిలు ప్రారంభించారు. పశువైద్యాధికారి డా. అవనాపు అప్పలనాయుడు ఆద్వర్యంలో నిర్వహించిన ఈశిబిరంలో98 దూడలకు, 205 పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. అలమండలో పశువైద్యాధికారి డా. నరేష్ కుమార్ ఆద్వర్యంలో పశువైద్యశిబిరం ఏర్పాటు చేయగా ఈశిబిరాన్ని స్థానిక సర్పంచ్ కోట పాపమ్మ ప్రారంభించారు. కార్యక్రమానికి వైస్ఎంపిపి గేదెల వెంకటరావుతోపాటు ఎంపిటిసి డెక్కా శ్రీను గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈశిబిరంలో 56దూడలకు, 360 పెద్ద పశువులకు,1550 గొర్రెలకు నట్టల నివారణ మందులువేయడం జరిగిందన్నారు.

చీఫ్ సెక్రటరీ విజయానంద్ చే తహసిల్దార్ కృష్ణంరాజుకు పురస్కారం ప్రదానం

విశాలాంధ్ర-రాజాం : రాజాం నియోజకవర్గ ఉత్తమ ఎన్నికల సహాయ అధికారిగా రాజాం తాసిల్దార్ ఎస్.కృష్ణంరాజు కు ఎంపికయ్యారు. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ క్రింద ఈ పురస్కారం వరించింది. ఉత్తమ ఏఆర్ఓగా రాజాం తాహసీల్దార్ ఎస్.కృష్ణంరాజు కు ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కె.విజయనంద చేతుల మీదగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారం అందుకున్నారు.ఎంపిక పట్ల స్థానిక తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, ఆర్ఐలు, వీఆర్వోలు ఆయనను ప్రత్యేకించి ఫోన్లో అభినందనలు తెలిపారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వెహికల్స్ తయారీపై వర్క్ షాప్

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజులు అనగా శుక్రవారం శనివారం రోజుల్లో సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వెహికల్స్ పై సూర్య రెన్యువబుల్ ఎనర్జీ సిస్టమ్స్ లోకేష్,వసంత్ విశాఖపట్నం వారిచే వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ గారు మాట్లాడుతూ బీటెక్ ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ విభాగలు కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో పాల్గొని ఈ వెహికల్ తయారు చేశారని తెలిపారు.ప్రస్తుత రోజుల్లో పర్యావరణ కాలుష్య నివారణలో భాగంగా సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వెహికల్స్ కు డిమాండ్ పెరుగుతుందిని తెలుపుతూ,ఈ వెహికల్స్ పైన సోలార్ ప్యానల్ అమర్చడం ద్వారా బ్యాటరీ యొక్క లైఫ్ టైమ్ పెరగడమే కాకుండా నడుస్తుంటే ఆటోమేటిక్ గా చార్జింగ్ అవుతాయని చెప్పారు.మరియు ఫాల్ట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్,ఆటో కట్ ఆఫ్ చార్జర్,సెంట్రల్ లాకింగ్ సిస్టమ్,యాంటీ థెఫ్టింగ్ అలారమ్,బ్యాలెన్స్ డ్ రియల్ షాక్ అబ్జర్వర్స్,లోడ్ గేర్ సిస్టమ్స్ వంటి అధునాతన ప్రత్యేకతలు ఉన్న పరికరాలు ఇమిడి ఉండటమే ఈ వెహికల్ ప్రత్యేకత అని తెలిపారు.అలాగే ఈ మొత్తం వెహికల్ 48 ఓల్ట్ సిస్టమ్ తో తయారయిందని తెలిపారు. ఈ వెహికల్ ద్వారా 300 కిలోల లోడ్ తో 80 నుండి 100 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ,ఏట జి.అనిల్ కుమార్,వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

అధ్యక్షుడుగా విజయకుమార్

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ ఎస్ కోట వాసవి క్లబ్ యూత్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ఆదిమూలం రత్నావతి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఇనస్టిలేషన్ ఆఫీసర్గా కుసుమంచి వెంకట్రావు పాల్గొన్నారు నూతన అధ్యక్షతగా నియామకం అయినటువంటి ఉప్పల విజయకుమార్తో జిల్లా గవర్నర్ వెంకట్రావు ప్రమాణ స్వీకారం నిర్వహించారు వాసవి క్లబ్ సమాజంలో వివిధ వర్గాల వారికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ముఖ్య అతిథి రత్నావతి తెలియజేశారు నూతన కార్యదర్శిగా బొంద సురేష్ కుమార్ కోశాధికారిగా మహేంద్ర ప్రమాణ స్వీకారం నిర్వహించారు అదేవిధంగా క్లబ్బు ఉపాధ్యక్షులుగా వి సతీష్ గౌరవ అధ్యక్షులుగా కంచర్ల వెంకటేష్ ప్రమాణస్వీకారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ హెచ్ నానాజీ జిల్లా ఇన్చార్జీలు బాలనాగు శ్రీనివాస్ ఆదిమూలం సాయికుమార్ రీజనల్ సెక్రటరీ ఆది మన హరీష్ కుమార్ జోన్ చైర్మన్ ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ గోదాములు పనిచేస్తున్న ఏపీ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు తక్షణమే పెంచిన కూలి రేట్లు జీవో విడుదల చేయాలి

ఏపీ సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్లు డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఆహార భద్రత పథకంలో సివిల్ సప్లై గోదాంలో లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న హమాలీలకు కింట్లకు 25 రూపాయల నుండి 28 రూపాయలకు పెంచిన కూలి రేట్లు తక్షణమే జీవో జారీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీ సివిల్ సప్లైస్ హమాలీ సంఘం కూలి రేట్లు పెంపు కోసం జీవోలు విడుదల చేయాలని, 2024 జనవరి నుండి డిసెంబర్ 24 వరకు పెంట్ల కు పెంచిన 25 రూపాయల నుండి 28 రూపాయలు కూలి రేట్లు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఏపీ సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు పిలుపులో భాగంగా పట్టణం బొబ్బిలి సివిల్ సప్లై గోదాము వద్ద ఏపీ సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్లు నర్సింహులు, జట్టు మేస్త్రీలు పొందూరు గోపి, మెండి నర్సింగరావు, వజ్జి నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. తక్షణమే ప్రభుత్వం సంబంధిత సివిల్ సప్లై అధికారుల ద్వారా జీవో జారీ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గణతంత్ర దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు : జేసీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను జెసి సేతు మాధవన్ శనివారం సాయంత్రం పరిశీలించారు. పతాక ఆవిష్కరణ వేదిక, గ్రౌండ్, స్టాల్స్, శకటాల మార్గం, వీఐపీ గ్యాలరీ, ఇతర ఏర్పాట్లను తనిఖీ చేశారు. మార్పులు చేర్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా, లోటుపాట్లకు తావివ్వకుండా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జేసి స్పష్టం చేశారు. ఆర్డీవో డి.కీర్తి, తాహసీల్దార్ కూర్మనాధరావు, ఇతర అధికారులు జెసి వెంట ఉన్నారు.

ప్రజలకి సేవలందించిన వాలంటీర్లపై కక్ష సాధింపు చర్యలు సిగ్గుచేటు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా పని చేసి ప్రజలకి సేవలందించిన వాలంటీర్లు పైన కక్ష సాధింపులకి పూనుకోవడం చాలా సిగ్గు చేటు అనిఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరంలో ఎ.పి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధర్యంలో శనివారం వాలంటీర్లు అందరూ కలిసి ర్యాలీగా వెళ్ళి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర మానవహారం నిర్వహించి ముఖ్యమంత్రి గారూ వాలంటీర్లు కి మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోండి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ 2019 లో సచివాలయ వ్యవస్థ కంటే ముందుగానే వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతి యువకులను వాలంటీర్లుగా నియమించి వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా సేవలు చేయడం జరిగిందనీ అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తాం అని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం వలన వాలంటీర్లు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో 2 లక్షల అరవై వేల మంది వాలంటీర్లు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అవుతారు వాలంటీర్లు అందరికీ న్యాయం చేస్తారని ఎన్నో ఆశలు పెట్టుకుని ఎన్ని రాజకీయ ఒత్తిళ్ళకి గురి చేసిన కూటమి ప్రభుత్వం గెలుపుకోసం వారి వంతుగా కృషి చేసిన వాలంటీర్ల ఆశల్లో నీళ్ళు చల్లకుండ వారి ఆవేదన అర్థం చేసుకుని ఉద్యోగాల్లో కొనసాగించాలన్నారు. 6 నెలలుగా ప్రభుత్వం నుండి గౌరవ వేతనం కూడా చెల్లించకపోతే ఎందరో మహిళలు ఆ గౌరవ వేతనం మీదే కుటుంబంలో కొంత ఆర్థక ఇబ్బందులను నెట్టుకొస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు వాలంటీర్స్ అందరికి న్యాయం చేస్తామని నెలకు పదివేల రూపాయలు గౌరవ వేతనం పెంచి ఇస్తామని వాలంటీర్లు అందరికి సమాజంలో మంచి గుర్తింపు గౌరవం వుండే పద్ధతిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మరిచిపోవద్దు అని గుర్తు చేశారు. అలాగే ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ రాజకీయ నాయకులు ఒత్తిడి చేసి బలవంతపు రాజీనామాలు చేయించడం వల్ల చాలా మంది వాలంటీర్స్ ఒత్తిళ్ళకి తట్టుకోలేక బలవంతంగా రాజీనామాలు చేసారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని మరచిపోకుండా వాలంటీర్స్ అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇప్పించాలని, గత 6 నెలలుగా బకాయి ఉన్న గౌరవ వేతనాన్ని విడుదల చేయించాలని, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను మన్నించి తిరిగి విదుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వానికి సేవ చేయాలి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్ ఉద్యోగాల్లో చేరిన వాలంటీర్ అందరి భవిష్యత్తుకు భరోసా కల్పించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. 11 వ తేదీ నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాలంటీర్లుకి న్యాయం జరగకపోతే ఏఐటీయూసీ వాలంటీర్లకు అండగా నిలబడి వాళ్ళకి న్యాయం జరిగే వరకూ దశల వారీ పోరాటాలకు కార్యాచరణతో వెళ్ళక తప్పదనీ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, సిపిఐ విజయనగరం మండల నాయకుడు వెలగడ రాజేష్ విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాలంటీర్లు పాల్గొన్నారు.

పేరు మార్పు

శ్రీ రుద్ర నారాయణమ్మ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న సంస్కృతి ఇంగ్లీషు మీడియం పాఠశాల(అలమండ) (ఆర్.సి.నెం.-1871/A2/2023 యొక్క పేరును అమరావతి ఇంగ్లీషు మీడియం స్కూల్గా మార్పు చేయడం జరుగుతుంది. (UDISE No. 28127100797 ఎవ్వరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడల తెలియజేయగలరు.

పి.రూప చంద్రిక,
కరస్పాండెంట్, సెల్ : 9553883049
అమరావతి ఇంగ్లీషు మీడియం స్కూల్
అలమండ గ్రామం, జామి మండలం

నరేంద్ర మోదీ ఆస్థానం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ రాసిన నరేంద్ర మోదీ ఆస్థానం పుస్తకాన్ని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఆవిష్కరించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో ఉన్న 71 మంది మంత్రుల రాజకీయ, వ్యక్తిగత జీవిత విశేషాలపై పుస్తకం బాగుందని రచయితను జయప్రకాష్ నారాయణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.

ఓటు హక్కు దేశానికి గొప్పశక్తి

స్కౌట్ మాస్టర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర-రాజాం/సంతకవిటి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్.స్కౌట్ మాస్టర్ గడే అప్పలనాయుడు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ, మానవహారాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గడే అప్పలనాయుడు మాట్లాడుతూ ఓటుహక్కు చాలా విలువైనదని దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటుహక్కు దేశానికి గొప్ప శక్తి అని ఓటు అనేది బుల్లెట్ కంటే శక్తివంతమైనదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని. ఓటు అనేది మన తలరాతన మారుస్తుందని చెబుతూ విద్యార్థులను గ్రామస్తులను అవగాహనపర్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పల్లి గౌరి నాయుడు, ఎం.శ్రీనివాసరావు, రాకోటి శ్రీనివాసరావు, పోతురాజు సీతారాం, గెడ్డాపు పాపారావు, వావిలపల్లి వెంకటరమణ, సచివాలయం సిబ్బంది కింతలి పాపారావు వీఆర్వో ఏవి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాసామ్య పరిరక్షణలో ఓటు కీలక పాత్ర: మిత్తిరెడ్డి

విశాలాంధ్ర-రాజాం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సభ్యులు, సారథి నీటిసంఘం సభ్యులు మిత్తిరెడ్డి మధుసూదనరావు స్థానిక రాజాం పురపాలక సంఘ పరిధి 6వ వార్డు సారధి నందు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వార్డు ప్రజలకు ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ఓటు హక్కు తప్పనిసరి అని, ఓటర్ ఐడి కార్డు గుర్తింపు ఉపయోగపడుతుందన్నారు, ఓటు యొక్క ప్రాధాన్యతను యువతకు తెలియజేయడం జరిగింది, అనంతరం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం 1 జనవరి, 1 ఏప్రిల్, 1 జూలై, 1 అక్టోబర్ నెలలలో కొత్త ఓటరగా నమోదు చేసుకునేందుకు అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు, కావున 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు విధిగా తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు, కొత్తగా పేరు నమోదు చేసుకోవడానికి ఫారం 6, ఓటర్ జాబితాలో ప్రస్తుతం ఉన్న పేరును తొలగించడానికి ఫారం -7, విదేశాల్లో ఉన్న భారతీయ పౌరుడు ఓటర్ జాబితా చేరేందుకు ఫారం 6ఏ, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, దిద్దుబాట్లు చేసుకునేందుకు ఫారం 8 నింపి గ్రామ సచివాలయం మరియు వార్డు సచివాలయంలో బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) అందజేయాలన్నారు. హెల్దీ ఓటర్ జాబితా ద్వారా బలమైన దేశ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర : దత్తిరాజేరు :మండలం లో గల దత్తి గ్రామంలో వేంచిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు శ్రీమత్ కంధాడ హరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పుష్య మాసం బహుళ ఏకాదశి (షటిల ఏకాదశి)సందర్భంగా . భక్తులు అధిక సంఖ్యలో అర్చనలు, అభిషేకాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

నాటు సారాయి తయారు చేస్తే కఠిన చర్యలు

కొత్తవలస ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సి.ఐ జి. రాజశేఖర్ నాయుడు

విశాలాంధ్ర-వేపాడ: గ్రామాల్లో ఎక్కడైనా నాటు సారా తయారుచేసినా అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని కొత్తవలస ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రాజశేఖర్ నాయుడు అన్నారు.శనివారం మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులతో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారాయి తయారు చేయడం గాని అమ్మడం గాని చేయరాదన్నారు.అలాగే బెల్ట్ షాపులు నిర్వహిస్తే వెంటనే నిలిపివేయాలన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం అమ్మకాలు గాని మద్యం సేవించి ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే వేపాడ మండలంలోని అంకా జ్యోష్యులపాలెంలో ఉన్న మద్యం దుకాణంలో అమ్ముతున్న మద్యం నాణ్యతను ఎమ్మార్పీ రేట్లు విషయాలపై తనిఖీ చేశారు.అలాగే లక్కవరపుకోట మండలంలోని లచ్చంపేట గ్రామంలో ఉన్న మద్యం దుకాణంలో సోదాలు నిర్వహించామన్నారు.అలాగే ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొత్తవలస ఎక్సైజ్ అండ్ ప్రొహెషన్ పరిధిలోగల కొత్తవలస, లక్కవరపుకోట,వేపాడ మండలాల్లో గల మద్యం దుకాణాలనుమూసివేయబడతాయని,ఎవరైనా మద్యం దుకాణాలు తెరిచి మద్యం అమ్మకాలు జరిపినట్లయితే కొత్తవలస ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కొత్తవలస కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్సై వి.ఎన్.రాజు, హెడ్ కానిస్టేబుల్స్ పి.వీర్రాజు,బి.రాముడు,సిబ్బంది బి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పడాల అరుణ ను కలిసిన మక్కా...



విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరంలో శనివారం మాజీ మంత్రి జనసేన పిఎసిసభ్యురాలు పడాల అరుణను మర్యాద పూర్వకంగా రాష్ట్ర తూర్పు కాపు సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు కలసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో తూర్పు కాపు ఐక్యత కు సమిష్టిగా అందరూ కృషి చేయాలని అన్నారు. ఆమె స్పందిస్తూ త్వరలోనే కార్యాచరణ చేద్దామని కాపులందరినీ ఒకే తాటి పైకి తీసుకొచ్చి ఐక్యతకు పోరాటం చేద్దామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు (జగన్) శ్రీనివాసరావు గెద్ద గోపి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాలతో శ్రీ వేంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర

విశాలాంధ్ర-విజయనగరం.ఫోర్ట్: ప్రజల చేరుటకు శ్రీ వేంకటేశ్వర స్వామిని చేర్చడమే లక్ష్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మ పరిరక్షణ సమితి జిల్లా శాఖ సంయుక్త నిర్వహణలో శనివారం ఉదయం పట్టణంలోశ్రీ వేంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు.టిటిడిప్రాంగణంలో గల శ్రీస్వామి వారికి నిర్వహించిన పూజలు అనంతరం తిరుపతి హిందూధర్మ ప్రచార పరిషత్ ప్రధాన సూపరింటెండెంట్ ఎం.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో టిటిడి ప్రోగ్రాం ఆఫీసర్ జె.శ్యాంసుందర్ పర్యవేక్షణలో జరిగిన యాత్ర పట్టణంలోని పలుదేవాలయాలన్నిటిలో కార్యక్రమాలు చేపట్టి టిటిడి ప్రాంగణం చేరుకుంది. భక్తులజయ గోవింద నామాల నడుమజరిగిన ఈ యాత్రలో జిల్లాలోని భజన,కోలాటం,తప్పెట గుళ్ళు, దాసన్నపేట త్రినాథ్ బృందం పాల్గొని శ్రీ స్వామి వారిని కీర్తిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. ఈసందర్భంగా తితిదే హెచ్ డిటిపి ప్రధాన సూపరింటెండెంట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు తొమ్మిది జిల్లాల్లో కళాబృందాలతోపలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.తితిదేపిఆర్ఓ శ్యాం సుందర్ మాట్లాడుతూ తితిదే ద్వారా ప్రతినెలా ఆధ్యాత్మిక ప్రవచనాలు, కార్యక్రమాలు చేపట్టి భక్తులకు, కళాకారులను చైతన్యం కలిగిస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమాలను విశాఖ కుచెందిన సాధుమతంకుచెందిన శ్రీ పూర్ణానంద సరస్వతి స్వామి,హెచ్ డిటిపి శ్రీకాకుళం ఇన్చార్జి ఎం.లలితమణి, శ్రీవారి స్వచ్ఛంద సేవకులు బిఏ.రవి.కుమార్, రంగాచార్యులు, తిరుమల రంగనాథ అయ్యంగార్ పాల్గొన్నారు.

'నెలవారీ సమావేశాన్ని' నిర్వహించిన "అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్"

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నెలవారీ సమావేశం అయ్యన్నపేట వద్దనున్న నూతన మున్సిపల్ నడక మైదానంలో శనివారం ఉదయం నిర్వహించారు.ముందుగా కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన గౌరవ అతిధులంతా మాజీ అంతర్జాతీయ వాకర్స్ అధ్యక్షులు తోషిని వాల్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎలక్ట్ గవర్నర్ ఎ. తిరువతి రావు మాట్లాడుతూ అనతికాలంలోనే అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో సమాజానికి ఆదర్శముగా నడక సంఘాలు దోహదపడుతున్నాయని, మరిన్ని నూతన నడకసంఘాలు రావడానికి ప్రతీ నడక సంఘం ముందుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా గౌరవ అతిధులుగా హాజరైన ఏరియా కోర్డినేటర్ డాక్టర్ ఎ. ఎస్. ప్రకాశరావు,రీజనల్ కౌన్సిలర్ 3 కర్రోతు సత్యం,వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోర్డినేటర్ జి. కృష్ణంరాజు, ఏరియా కోర్డినేటర్ ఎస్.ఎస్. ఎస్.ఎస్. వి.ఆర్. ఎం. రాజు,డిప్యూటీ గవర్నర్ టి. చిరంజీవి రావు, క్లబ్ గౌరవ సలహాదారులు పిన్నింటి సూర్యనారాయణ మరియు మాజీ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కె. ఎర్నాయిడు మాట్లాడుతూ.. అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలను కొనియాడుతూ.. తమ ఆరోగ్యం కోసం నడవటమే కాకుండా సమాజం కోసం అవగాహనా కార్యక్రమాలు,వైద్య శిబిరాలు, చలివేంద్రాలు, అన్నదానం, నేత్ర, రక్తదాన శిబిరాలు, స్వచ్ భారత్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు వాకర్స్ క్లబ్బులు కృషిచేస్తున్నాయని తెలిపారు, మనం బాగుంటే మన కుటుంబం బాగుంటుందని, మన కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందని అందుకే ప్రతీఒక్కరూ ఆరోగ్యం పట్ల, ఆహారనియమాల పట్ల శ్రద్దవహించాలని, సమాజంలో నడకతో పాటు నడత అవసరమని ముఖ్యంగా యువతీయువకులతో పాటు ప్రతీఒక్కరూ పుస్తకాలు చదివి జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించుకొవాలని అన్నారు. అనంతరం ముఖ్యఅతిధిగా హాజరైన ఎలక్ట్ గవర్నర్ ఎ. తిరుపతి రావు ను క్లబ్ పెద్దలంతా సత్కరించారు.క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్,తోషినీ వాల్ వాకర్స్ క్లబ్, బాలాజీ వాకర్స్ క్లబ్, ప్రగతి వాకర్స్ క్లబ్, ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్,ఈవినింగ్ వాకర్స్ క్లబ్, మరియు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ప్రతినిధులంతా భారీసంఖ్యలో పాల్గున్నారు.

ఆగిన ధాన్యం కొనుగోలు

ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర-భోగాపురం : రైతుల నుంచి గత రెండు రోజులుగా ధాన్యం కొనుగోలు చేయటం లేదు. దీంతో రైతులు ధాన్యం కొనుగోలు చేస్తున్న వ్యవసాయ పరపతి సంఘం వద్ద అధికారులు ను నిలదీశారు. శుక్రవారం ఉదయం ట్రాక్టర్ లో ధాన్యం తీసుకువచ్చామని ఇక్కడ ధాన్యం కొనుగోలు చేయటం లేదని రైతులు అంటున్నారు. ఇంకా ఎప్పుడు కొనుగోలు చేస్తారా తెలియక కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. భోగాపురం మండలానికి దెంకాడకు చెందిన సాయి గణపతి, పూసపాటిరేగ కు చెందిన అకి శ్రీనివాస్, శ్రీ లక్ష్మి శ్రీనివాస, గొలగాం శుభకరి మోడరన్ రైస్ మిల్లులు కేటాయించారని వ్యవసాయ పరపతి అధికారి రామిశెట్టి జనార్ధన తెలిపారు. అయితే ఈ నాలుగు మిల్లులకు బ్యాంకు గ్యారెంటీలు, టార్గెట్లు పూర్తి అయిపోవడం వల్ల అంతర్జాలంలో ఈ మిల్లులకు ట్రక్ సీట్ రావటం లేదన్నారు. అందువల్లే ధాన్యం కొనుగోలు చేయలేకపోతున్నామని తెలిపారు. ఈ విషయం వ్యవసాధికారి హరికృష్ణ వద్ద ప్రస్తావించగా మిల్లులో బ్యాంకు గ్యారంటీలు ప్రస్తుతం లేనందున ధ్యాన్యం కొనుగోలులో అంతరాయం కలిగిందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించామని ఆదివారం నుంచి ధాన్యం కొనుగొలు ప్రారంభిస్తామని అలాగే ప్రస్తుతం ఉన్న ఈ నాలుగు మిల్లులు తో పాటు అక్కివరంలో కొత్త మిల్లు కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదు !

మండలంలో 2700 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాలి. ఇప్పటికి 1200 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగులు చేసారు. ఇంకా 1500 మెట్రిక్ టన్నులు ధ్యాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. సగం ధ్యాన్యం కూడా కొనుగోలు చేయకుండా ధాన్యం కొనుగోలులో అంతరాయం గమనించాల్సిన విషయం. రెండు రోజులు నుంచి ధాన్యం తెచ్చిన ట్రాక్టర్లకు అద్దెలు, కూలీలు చెల్లించలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ధ్యానం కొనుగొలు చేయాలనీ రైతులు కోరుతున్నారు

డైరీ ఆవిష్కరించిన కమిషనర్ రామప్పలనాయుడు

విశాలాంధ్ర-రాజాం: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసి యేషన్ 2025 సంవత్సరం డైరీ ని రాజాం మున్సిపల్ కమీషనర్ జె. రామప్పల నాయుడు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిపిఓ రమేష్, ఏ.ఈ. రామ్ వెంకట్ రాజ్, మున్సిపల్ సర్వేయర్ మరిపి ఈశ్వర సత్యనారాయణ వలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల జాతీయ ఓటర్ల దినోత్సవం

తహసిల్దార్ ప్రసాద్ రావు

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండల కేంద్రంలోని తహసిల్దార్ డి. ఎం . జి. ఎస్ ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. కే. జి. బి. వి పాఠశాల విద్యార్థులు, ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు చేత తన కార్యాలయం నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఓటు హక్కు పొందాలని, ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని, ఓటుకు నోటు సమాజానికి చేటు అన, బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనదని తదితర ఓటు ప్రాముఖ్యతను తెలియపరిచారు.. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఐదుగురు వయోవృద్ధ ఓటర్లను పుష్పగుచ్చాలు ఇచ్చి దుస్సాలు వాళ్ళ కప్పి పండ్లు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఓటర్లు నమోదు కార్యక్రమంలో సేవలందించిన బి. ఎల్. ఓ లను దృస్సా లు తప్పి ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సత్కరించారు. వీఆర్వోలు, వీఆర్ఏలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వే డిప్యూటీ తాసిల్దార్ అప్పారావు, రెవెన్యూ పర్యవేక్షకులు సన్యాసిరావు, సీనియర్ సహాయకులు రవి, వీఆర్వోలు కే మల్లేశ్వరరావు, గణేష్, బి రాము కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జామిలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -జామి: మండల కేంద్రమైన జామిలో 15వ జాతీయ ఓటర్లు దినోత్సవ వేడుకలను స్థానిక రెవెన్యూ అధికారులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుంచి తహశీల్దార్ ఐ. కృష్ణలత ఆధ్వర్యంలో భారీ ర్యాలీని ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన రహదారినుంచి బస్టాండ్ వరకు నిర్వహించి అనంతరం మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది అర్హులైన ప్రతీ ఒక్కరికి ఉండాలన్నారు. తగిన వయసు వచ్చిన వెంటనే ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది మన దేశ భవిష్యత్‌ను బంగారుమయం చేసే ఒక సాధనమన్నారు. ఓటును దుర్వినియోగం చేయరాదన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెర్లాంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం నుండి తాసిల్దార్ , ఎంపీడీవో రేగి రాంబాబు, ఎంఈఓ జె త్రినాధరావు, ఆర్ పాపారావు, హెచ్ డి టి జి సత్యనారాయణ, శ్రీ వెంకటేశ్వర జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ టి రామారావు, మరియు విద్యార్థులు, వీఆర్వోలు ర్యాలీగా స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ర్యాలీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను, మరియు ఓటు నమోదు గురించి విద్యార్థులకు వివరించారు. ఈయనతో పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు,పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్తు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ రమేష్, ఎమ్మార్ ఎమ్మెస్ కే నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించండి

మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవి శంకర్ ప్రసాద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిం చాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. రవి శంకర్ ప్రసాద్ తెలిపారు. 'రోడ్డు భద్రతా మాసోత్స వాలు'లో భాగంగా శనివారం. శ్రీ విజ్ఞాన్ జె.వి.యస్ జూనియర్ కళాశాలలో విధ్యర్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కె. రవి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలలో రహదారుల భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో భాగంగా పలు అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. విద్యార్థులు రహదారి నిబంధనలపై అవగాహన ఉండాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా మద్యం తాగి వాహనాలు నడవడం, అధిక వేగంతో జరుగుతున్నాయన్నారు. వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకపాత్ర : ఎమ్మార్వో

విశాలాంధ్ర -మెంటాడ: జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మెంటాడ లో సం తోట నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ఆయుధం లాంటిదని తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కే.జీ.బీ.వి స్కూల్ నందు ఓటర్ దినోత్సవం సందర్భంగా స్కూల్ లో పిల్లలు మరియు ఉపాధ్యాయులు తో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటర్ నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ ఆయా గ్రామాల వీఆర్వోలు, ప్రిన్సిపల్ శారద సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం కంటే బలం : ఆర్డీవో సత్యవేణి

విశాలాంధ్ర -చీపురుపల్లి: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు వజ్రాయుధం కంటే బలమైనది శక్తివంతమైనదని చీపురుపల్లి ఆర్డీవో బి సత్యవేణి అన్నారు.. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా శనివారం పట్టణంలోని పలు కళాశాలల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో భారీ ఎత్తున జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు... స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం రాజారావు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు... తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ మూడు రోజుల జంక్షన్ మీదుగా గాంధీ బొమ్మ జంక్షన్ వరకు సాగింది.. ఈ ర్యాలీలో ఆర్డిఓ బి సత్యవేణి పాల్గొన్నారు.. బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది... ఓటు మన హక్కు... ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిది.. అంటూ పలు నినాదాలు చేశారు... అనంతరం స్థానిక కళాశాలలో జాతీయ వాటర్ దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవముగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ ఎన్ రాజారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.. ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలు మార్పు చెందుతాయని ఆయన అన్నారు... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.. అనంతరం జాతీయ వాటర్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.. అలాగే సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రమాణ పత్రాన్ని చదివి ప్రమాణం చేయించారు. అలాగే కారుల నిర్వహించిన ముగ్గుల పోటీల్లో భాగంగా మహిళలు వేసిన ముగ్గులను తిలకించారు... ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్ రాజారావు ఇతర అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



విశాలాంధ్ర- రామభద్రపురం: జాతీయ ఓ టర్ దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ సులోచన రాణి ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థుల ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో తాసిల్దార్ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించుకుంటూ వెళ్లారు, అందరితో మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. రాజ్యాంగంలో ఓటు హక్కు కీలకమైనదని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నము, ఏఎస్ఐ అప్పారావు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు కాలేజీ విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో ఓటు ముఖ్యమైనది

పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: దేశ నిర్మాణం లో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. పాఠశాల స్థాయి నుండే దేశం గొప్పదనం గురించి, ప్రజాస్వామ్యం గురించి పిల్లలకు బోధిస్తే వారికి ఓటు విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మనిషి జీవనానికి స్వేచ్ఛ అవసరమని, ప్రజాస్వామ్యం నుండే ఆ స్వేచ్ఛ లభిస్తుందని, అప్పుడే పిల్లలకు ఓటు విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ముఖ్యమని, దేశ భక్తి ఉంటె ఓటు విలువ తెలుస్తుందని అన్నారు. గతం లో ఎంతో మంది పోరాటం చేయడం వల్లనే స్వాతంత్ర్యం వచ్చిందని, అప్పటి దేశ భక్తి ప్రస్తుత తరం లో కనపడడం లేదని , తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలలో లెక్కలు, సైన్సు తో పాటు దేశ భక్తి గురించి కూడా బోధించాలని తెలిపారు. చదువు, ఉద్యోగం , సంపాదన తప్ప దేశ భక్తి గురించి పిల్లలకు తెలియడం లేదని, దేశాన్ని ధన తంత్రంగా కాకుండా గణతంత్రంగా ఉంచాలని హితవు పలికారు. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత యని, ఓటు ప్రతి ఒక్కరి కంఠ ధ్వని గా పేర్కొన్నారు . ఓటు వేయడానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని , 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా చేరాలని తెలిపారు. గత ఎన్నికల్లో వృద్ధుల హోటింగ్

ఇంటికే వెళ్లి ఓటు వేయించడం జరుగుతోందని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఓటరు నమోదు కోసం గతం లో జనవరి నెలలో మాత్రమె అవకాశం ఉండేదని, ప్రస్తుతం సంవత్సరం లో 4 సార్లు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. స్వీప్ కార్యక్రమం ద్వారా 18 ఏళ్ళు నిండిన వారిని ఓటర్లుగా చేర్చడం జరుగుతోందని, ఎన్ ఆర్.ఐ లకు కూడా ఓటు హక్కు కల్పిస్తున్నామని తెలిపారు. తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది వోట్ ఫర్ ష్యూర్ అనే నినాదం తో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, రాజాం తహసిల్దార్ , నెల్లిమర్ల బి.ఎల్.ఓ లు కూడా గవర్నర్ నుండి అవార్డు ను అందుకుంటున్నారని, వారికీ అభినందనలు తెలిపారు. తొలుత సభలో అందరితో ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. సభ అనంతరం ఎక్కువ సార్లు వోటింగ్ లో పాల్గొన్న సీనియర్ సిటిజెన్ విద్యా సాగర్ జైన్, దివ్యాంగ ఓటరు కొండబాబు, ట్రాన్స్జెండర్ ప్రణీతను ఈ సందర్భంగా సన్మానించారు. నూతన ఓటర్లకు ఎపిక్ కార్డు లను అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉత్తమ బి.ఎల్.ఓ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి సమావేశం లో ఆర్.డి.ఓ కీర్తి, జిల్లా అధికారులు, యువ ఓటర్లు , విద్యార్థులు, పాల్గొన్నారు.

ఎస్.కోటలో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జాతీయ ఓటర్ల దినోత్సవం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా కళాశాల విద్యార్థిని విద్యార్థులతో పట్టణములోని ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన సభలో తాసిల్దార్ అరుణకుమారి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం వేపాడ బ్రిడ్జి స్కూల్ విద్యార్థినులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. అనంతరం సీనియర్ సిటిజెన్సీను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓటరు అక్షరాస్యత వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవ రావు, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీలు, పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికివజ్రాయుధం ఓటు హక్కు

విశాలాంధ్ర-వంగర : ప్రజా స్వామ్యానికి అత్యంత కీలకమైనది ఓటుగా తహశీల్దార్ డి.ధర్మ రాజు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవంసంద ర్భంగా శనివారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నాయకులు విద్యార్థులు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ప్రజలకు బ్రహ్మాయుధమన్నారు.తప్పని సరిగా ఓటు నమోదు ఓటుహక్కు ను వినియోగించుకోవడం తప్పని సరిగా వివరించారు.ఓటు హక్కు సామాన్యులకు బ్రహ్మాస్త్రమని , ప్రతివారు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపుని చ్చారు. ఓటు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మజ్జి గణపతి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలనికోరారు.ప్రతివారు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చా రు. ఓటు ప్రాధాన్యతను అయన వివరించారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాదిగా వర్ణించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం గా పేర్కొన్నారు. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. మొదటిసారి ఓటర్‌గా నమోదు చేసుకునే వారికి సహాయం చేయడం విధిగా వివరించారు. ప్రతివారు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించా?యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారన్నారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపిందన్నారు. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలులోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసిందన్నారు. నాటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును నిర్వహిస్తున్నారన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశంగా అభివర్ణించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగాతహసీల్దార్ కార్యాలయం నుండి బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో తహసీల్దార్ తో సహా సిబ్బంది విద్యార్థులు తప్పకుండా ఓటు వేద్దాం,ప్రజాస్వామ్యాన్ని నిలబెడదాం, ఓటు విలువ నిలబెట్టు, అవినీతికి మట్టు పెట్టు , ఓటు హక్కు అందరి బాధ్యత అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంగర బస్ స్టాండ్ అంబే ద్కర్ వద్ద మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి గంగాభవాని, డి టీ ఎం ఆర్ ఐ రామారావు,రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 69 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం చంపావతి బ్రిడ్జి వద్ద అక్రమంగా 69 మద్యం సీసాలు తరలిస్తున్న దేవుపల్లి గ్రామానికి చెందిన వై . వెంకటరమణ షాపుల్లో కొనుగోలు చేసి పట్టుకొని వెళ్తుండగా శు క్రవారం రాత్రి 11:30 గంటలకు పట్టుకున్నామని గజపతినగరం ఎస్సై కే లక్ష్మణరావు విలేకరులకు తెలిపారు వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చక్రవర్తి

విశాలాంధ్ర-చీపురుపల్లి : రిపబ్లిక్ డే సందర్భంగా సోమవారం నాడు ఏ ఒక్కరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి తెలిపారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మద్యం దుకాణాలకు రిపబ్లిక్ డే సందర్భంగా సీజ్ వేయడం జరిగిందన్నారు. నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరైనా మద్యం అమ్మకాలు జరిపినట్లు సమాచారం అందితే వారి పైన కేసులు నమోదు చేస్తామని చక్రవర్తి వివరించారు. అక్రమ మద్యం జరిపిన వారిపైన 14405 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం అందజేయాలని ఈ సందర్భంగా సిఐ కోరారు.

మహిళల భద్రతా మనందరి బాధ్యత : ఎస్ఐ పాపారావు

విశాలాంధ్ర-భోగాపురం: మహిళా భద్రతా మనందరి బాధ్యత అని ఎస్ ఐ పాపారావు పేర్కొన్నారు. చిన కొండరాజు పాలెం గ్రామ స్తులతో ఎస్ఐ పాపారావు ఆధ్వర్యంలో శనివారం డ్రగ్స్,సైబర్ క్రైమ్, మహిళల భద్రత, గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్నా అఘాయిత్యాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని అన్నారు. అత్యవసర పరిస్థితులలో 100 డయల్ చేయాలనీ సూచించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని జాగ్రత్త వహించాలని సూచించారు.సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు నిషేధిత మత్తు పదార్థాలకు అందరు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,పోలీస్ సిబ్బంది పాల్గొఅన్నారు

వల్లంపూడిలో వైబోపేతంగా సాంబమూర్తి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వల్లంపూడి గ్రామంలో శుక్ర, శనివారాల్లో రెండు రోజులు పాటు గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా పేరొందిన శ్రీశ్రీశ్రీ సాంబమూర్తి స్వామి తీర్థ మహోత్సవం వైభవోపేతంగా సాగింది.తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని వేపాడ వల్లంపూడి గ్రామాల ప్రజలు వేలాదిగా తరలి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ధూప దీప నైవేద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తరించారు. అలాగే రెండవ రోజు తీర్థంను పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు ఆసక్తిగా సాగాయి.ఈ పోటీలలో సుమారు 17 ఎడ్ల బండ్లు పాల్గొనగా, వేల సంఖ్యలో జనాలు హాజరై ఎడ్ల బండ్ల పరుగు పోటీలను తిలకించారు.

సమర్థవంతమైన అధికారులుగా అవార్డు అందుకున్న జిల్లా ఎస్పీ , బెటాలియన్ కమాండెంట్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ప్రతిభ కనబర్చినందుకు 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ అవార్డు' అందుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ , బెటాలియన్ కమాండెంట్ మాలిక గార్గ్, ఐపిఎస్ లకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ చేతుల మీదుగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో అవార్డుల ప్రధానం సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను రాష్ట్ర ఎన్నికల కమీషనరు 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ - 2024' అవార్డులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ , ఎపిఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ మాలిక గార్గ్, ఐపిఎస్ లకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్, ఐఎఎస్ గారి చేతుల మీదుగా విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో అందుకున్నారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా ఎస్పీగా పని చేస్తున్న వకుల్ జిందల్ 2024 సం.లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో బాపట్ల జిల్లా ఎస్పీగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి, ఎన్నికల్లో ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ప్రత్యేకంగా 'సమర్థ' అనే మొబైల్ యాప్ ను ప్రత్యేకంగా రూపొందించి, ఎన్నికల నిబంధనలు సక్రమంగా అమలయ్యే విధంగాను, ఎన్ఫోర్సుమెంటు కేసులు నమోదు చేసి, రాష్ట్ర స్థాయిలో అప్పటి ఎన్నికల కమీషనరు నుండి ప్రశంసలు పొందారు. అదే విధంగా ప్రస్తుతం విజయనగరం ఎపిఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్గా పని చేస్తున్న మాలిక గార్గ్ పల్నాడు జిల్లాలో ఎన్నికలను సమర్ధవంతంగా, ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో పల్నాడు జిల్లాలో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడంతో అర్ధంతరంగా అప్పటి ఎస్పీని ఎన్నికల కమీషనరు బదిలీ చేయడంతో, పల్నాడు జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. కొద్ది రోజుల్లోనే జిల్లాలో అన్ని పోలీసు స్టేషనులను సందర్శించి, ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు చేపట్టి, ఎన్నికలు ప్రశాంతయుత వాతావరణంలో ముగిసే విధంగా సమర్ధవంతంగా పని చేసి, ప్రజలు, అధికారుల మన్ననలు పొందారు.సార్వత్రిక ఎన్నికలు 2024లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులను రాష్ట్ర ఎన్నికల ముఖ్య కార్యనిర్వహణాధికారి వివేక్ యాదవ్, ఐఎఎస్ గారు ఎంపిక చేసి, వారి సేవలను కొనియాడుతూ జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా విజయవాడ తమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ 2024' గా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్, కమాండెంట్ మాలిక గార్గ్, ఐపిఎస్ లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్, ఐఎఎస్ అవార్డులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, ఐఎఎస్, రాష్ట్ర ఎన్నికల మాజీ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్, అవార్డుకు ఎంపికైన పలువురు ఐఎఎస్ మరియు ఐపిఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఒలింపియార్డ్‌లో సాయి గౌతమి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని మధు పాడ గ్రామం వద్ద ఉన్న సాయి గౌతమి హై స్కూల్ విద్యార్థులు ఒలింపియార్డ్‌లో ఆల్ ఇండియా ర్యాంక్స్ తో తమ సత్తా చాటుకున్నారు. గత నెల 13న యునైటెడ్ కౌన్సిల్ నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ చర్చ్ పరీక్షల్లో ఆల్ ఇండియా రాష్ట్ర స్థాయి ర్యాంకులు ముగ్గురు 100 నుంచి 500 మధ్య ర్యాంకులు ముగ్గురు 500 నుంచి 1000 ర్యాంకులు నలుగురు 1000 నుండి 2000 ర్యాంకులు 12 మంది 2000 నుండి 3000 లోపు పదిమంది 3000 నుండి 5వేల లోపు ర్యాంకులు 26 మంది సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఎస్ఎస్ నాయుడు విలేకరులకు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి లో 100 లోపు నలుగురు 500 నుండి వెయ్యిలోపు 47 మంది 1000 నుండి 2000 లోపు 50 మంది 2000 నుండి 3000 లోపు ఇద్దరు ర్యాంకుల సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్ఎస్సి నాయుడు మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులను అభినందించారు

జియో రామకృష్ణ కు భారత్ సేవా ద్రష్ట పురస్కారం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, టి.వి.టూరిజం ఆరవ వార్షికోత్సవం సందర్భంగా భారత్ సేవా ద్రష్ట పురస్కారం ను శృంగవరపుకో పట్టణానికి చెందిన గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో), సిమ్ స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ కు ప్రదానం చేసారు. విశాఖపట్నం దస్పల్లా త్రివేణి సభా ప్రాంగణం లో అతిధులు ప్రముఖ సినీ నటుడు ప్రసన్న కుమార్, వాస్తు రత్నభూషణ్ డాక్టర్ పట్నాయిక్ నారాయణమూర్తి, ప్రజాపతి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం బ్రహ్మకుమారి బి.కె.రామేశ్వరి, ప్రముఖ దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపికను, ధృవపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. రెండు దశాబ్దాలకు పైగా రామకృష్ణ యోగా, పర్యావరణ రంగాలలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మములోని వృక్షో రక్షతి రక్షితః, ధర్మో రక్షతి రక్షితః సూత్రాలను తమ సంస్థల ద్వారా పాటిస్తూ అందరితో పాటింపజేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ, ధర్మ రక్షణ లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. రామకృష్ణ కు అవార్డు రావడము పట్ల పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

సీతం లో గ్లోబల్ ఎకనమిక్ ట్రేడ్ అండ్ బిజినెస్ కౌన్సిల్, తైవాన్ డైరెక్టర్స్ తో కృత్రిమ మేధస్సు , ఎంటర్ప్రెన్యూర్షిప్ అనే అంశం పై విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (సీతం)లో గ్లోబల్ ఎకనామిక్ ట్రేడ్ అండ్ బిజినెస్ కౌన్సిల్ సంస్థకు చెందిన డైరెక్టర్లు శివ కుమార్ మిస్ హుయ్ కృత్రిమ మేధస్సు ద్వారా విద్యార్థులను ఎంట్రప్రెన్యూర్ గా మార్చడానికి ఏ విధంగా సహాయపడుతుంది అని వివరించారు. కృత్రిమ మేధస్సు వల్ల సమయం, శక్తి మరియు డబ్బును ఆదా చేయడానికి మరియు ఉత్పాదకతను మరింత పెంచడానికి వాటిని ఎలా సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలో వివరించారు. కృత్రిమ మేధస్సు ద్వారా సంక్లిష్టమైన పనులలో మొత్తం పనితీరును గణనీయంగా పెంచే అవకాశం, నాణ్యతలో స్థిరమైన మెరుగుదలను చూపించే అవకాశం, విభిన్న ఉత్పత్తులు మరియు సేవలపై పెట్టుబడి పెట్టడంలో ఎలా ఉపయోగపడతాయి అని వివరించారు. తైవాన్ దేశం నుండి వచ్చిన డైరెక్టర్, మిస్ హ్యూ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు లో సెమీ కండక్టర్స్ పాత్ర గురించి మరియు వాటి ద్వారా భవిష్యత్తు అవకాశాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సత్య విద్యా సంస్థల డైరెక్టర్ మజ్జి శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ విద్య అభ్యసించే సమయంలో కృత్రిమ మేధస్సు ద్వారా ఎర్న్ వైల్ లెర్న్ అనే అంశం గురించి వివరించారు.సీతం కళాశాల ప్రిన్సిపల్ డి.వి రామమూర్తి ఈ కార్యక్రమం భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తుందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఈ .సి.ఈ , సి.స్.ఈ మరియు ఏ.ఐ అండ్ డి.స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో 3వేలు మొక్కలు నాటిన విమానాశ్రయ నిర్మాణ సంస్థ

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం ఉన్నత పాఠ శాలలో విమానాశ్రయ నిర్మాణ సంస్థ జిఎంఆర్, ఎల్ అండ్ టీ సంస్థలు శనివారం 3వేల మొక్కలు నాటారు. రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 10వేలు మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రాజెక్టు డైరెక్టర్ జీవా డేవిడ్ అన్నారు. ఈ పాఠశాలలో 3వేలు మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. భోగాపురం ఎస్ఐ సూర్య కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థుల చేతుల మీదుగా మొక్కలను నాటారు.

అట్టాడ బిఎన్ఆర్ ఆశ్రమాన్ని సందర్శించిన జేపీ

విశాలాంధ్ర -జామి: మండలంలోని అట్టాడ గ్రామంలో ఉన్న బి ఎన్ ఆర్ ఆశ్రమాన్ని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జై ప్రకాష్ నారాయణ శనివారం సాయంత్రం సందర్శించారు ముందుగా ఆశ్రమ నిర్వహణపై నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులను ప్రేమతో పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు రగ్గులను, ఇతర వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులను ఆదరించడం చాలా అవసరం అన్నారు ఇటువంటి ఆశ్రమం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బిశెట్టి శారద, బాల వెంకటలక్ష్మి,ఆళ్ల శిరీష, హరిత సాయి తదితరులు పాల్గొన్నారు.